



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు 11

# మూసి వాగు కబ్జాపై చర్యలేవి?

**▸▸ ప్రశ్నార్థకంగా వికారాబాద్ ఇరిగేషన్ శాఖ అధికారుల పనితీరు ▸▸ అధికారుల నిర్లక్ష్యానికి వాగులు నాలాలు కబ్జా ... ▸▸ మూసి వాగు కబ్జాపై అధికారుల మౌనం ఎందుకు?**



**వికారాబాద్ మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09):** వికారాబాద్‌లో ఇరిగేషన్ శాఖ అధికారుల పని తీరు ప్రశ్నార్థకంగా మారుతుంది. వారి నిర్లక్ష్యానికి చెరువులు, వాగులు, నాలాలు కబ్జాలు అవుతున్నాయి. కళ్లముందే కబ్జాలు అవుతున్నప్పటికి అధికారులు మౌనం వహిస్తున్నారు. సహజసిద్దంగా ఏర్పడిన వాగులను, నాలాలను కబ్జాదారులు కనుమరుగు చేస్తున్నారు. కబ్జా దారుల నుండి ముడుపులు అందడంతోనే వారు కబ్జాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి రెవెన్యూ సర్వే నెం: 499 లో నుండే వెళ్లే మూసి వాగు కబ్జాకు గురయ్యింది. ఈ వాగును కబ్జా చేసి సుమారు 2 నెలలు గడుస్తున్న ఇరిగేషన్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇది సహజసిద్దంగా ఏర్పడిన వికారాబాద్‌ను నుండి మూసికి వెళ్లే ప్రధాన వాగును ఓ వ్యక్తి కబ్జాకు పాల్పడిన ప్పటికి అతనిపై అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. నిబంధనల ప్రకారం వాగు పక్కన నిర్మాణాలు చేయాలంటే ఖచ్చితంగా ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ఓసీ తీసుకోవాల్సి ఉంటుంది. అధికారులు వాగు నుండి బఫర్ జోన్ స్థలం వదిలేసి నిర్మాణాలు చేయాల్సి ఉంటుంది. కాని ఇక్కడ మాత్రం బఫర్ జోన్ కూడా లెక్కచేయకుండా ఏకంగా సగం వాగును కబ్జా చేసి గోడ నిర్మించడం గమనార్హం. ఈ కబ్జా వికారాబాద్ జిల్లా కేంద్రంలోనే జరిగిందంటే ఇరిగేషన్ అధికారులు పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వాగు కబ్జాపై పలు పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినప్పటికి అధికారులు మొద్దు నిద్రను వీడకపోవడం విడ్డూరం. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు మౌనం వహించడంతో వారిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూసి వాగు కబ్జా చెర నుండి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన నార్సింగి టిపిఓ






గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) నార్సింగ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి 4 లక్షల లంచం తీసుకుంటూ ఏ సి బి అధికారులకు పట్టుబడింది. ఏ సి బి , డి.ఎస్.పి గంగసాని శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి తన 500 గజాల స్థలాన్ని ఎల్ఆర్ఎస్ చేయడానికి టిపిఓ మణిహారిక ను సంప్రదించగా ఆమె రెగ్యులరైజ్ చేయడానికి 5 లక్షల రూపాయలు డిమాండ్ చేసిందని తెలిపారు. స్థల యజమాని వినోద్ తాను అంత డబ్బులు ఇచ్చుకోలేనని 4.5 లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. ఈ విషయం వారం రోజుల క్రితం నాంపల్లి లోని ఏ సి బి కార్యాలయంలో ఫిర్యాదు చేశారన్నారు. ఏసీబీ అధికారులు వారం రోజుల నుండి నిఘా పెట్టి పూర్తి ఆధారాలను సేకరించమన్నారు. మంగళవారం ఉదయం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో 4 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారికకు స్థల యజమాని ఇచ్చే సమయంలో దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయండి అని తెలిపారు. ఈ నెంబరు 24 గంటలు పనిచేస్తుందన్నారు.

## యూరియా కోసం తాండూరులో "లొల్లి లొల్లి "చేసిన రైతులు...

**- రోడ్లపైకి వచ్చి రోదిస్తున్న రైతులు -15రోజుల నుండి ఎక్కడ చూసిన ఇదే రోదనలు**

**- రైతులకు మద్దతుగా నిల్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**



**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9):** తాండూరు ప్రాంతం రైతులు యూరియా కోసం మంగళవారం నాడు రోడ్లపైకి వచ్చి మరో సరి లొల్లి లొల్లి చేశారు. మిగతా 3లో

## ప్రజల కోసం పరితపించిన కవితామూర్తి కాళోజి

**- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**

3 లో



## పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్‌లైన్...

### నాలుగు గ్రామాలకు తాగునీరు బంద్



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 9): మండల పరిధిలోని వెంకిర్యాల వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడంతో నాలుగు గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీరు బంద్ అయ్యింది. ఆయా గ్రామస్థుల కథనం మేరకు వివరాలిలాఉన్నాయి. తంగళ్లపల్లి-వెంకిర్యాల గ్రామాల మధ్యన ఉన్న వాగు ఇటీవల కురిసిన వర్షాలకు పొంగి పొర్లింది. దీంతో మండల కేంద్రం కొందుర్గు నుంచి వెంకిర్యాల, లక్ష్మీదేవిపల్లి, కొత్త ఆగిర్యాల, పాత ఆగిర్యాల, జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాలకు తాత్కాలికంగా రాకపోకలు ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో గత నాలుగు రోజుల క్రితం వాగు వద్ద రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. మరమ్మత్తులు చేస్తున్న సమయంలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయింది. పైప్‌లైన్ పగిలిపోవడంతో వెంకిర్యాల, లక్ష్మీదేవిపల్లి, కొత్త ఆగిర్యాల, పాత ఆగిర్యాల గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీరు బంద్ అయ్యింది. నాలుగు రోజులుగా పగిలిపోయిన పైప్‌లైన్‌కు ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో, ఆయా గ్రామాల్లో ఉన్న బోరు మోటర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. పూర్తి స్థాయిలో అందరికి తాగునీరు అందడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించి, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఖాజను వివరణ కోరగా బుధవారం పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించి, తాగునీటిని అందజేస్తామని తెలిపారు.

# ఘనంగా డాక్టర్ రాజు నాయక్ జన్మదిన వేడుక

## ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులకు ఎదగాలని గ్రామస్తుల ప్రత్యేక పూజలు





యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9 ): నంది వనపర్తి మాజీ సర్పంచ్ డా" వర్త్యావత్ రాజు నాయక్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం యాచారం మండల కేంద్రంలోని ప్రజలు పెద్ద ఎత్తున , ఫ్లెక్సీలు, బ్యానర్లు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నంది వనపర్తి గ్రామ ప్రజలు నందీశ్వర ఆలయంలోని శివునికి ప్రత్యేకమైన పూజలు చేసి, రాజు నాయక్ ఆయురారోగ్యాలతో ఉండి గొప్ప గొప్ప పదవులు చేరాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నంది వనపర్తి ప్రజలు మాట్లాడుతూ... గ్రామ ప్రజలను ఆపదలో ఆదుకుంటూ, గతంలో ఎంతో సుపరిపాలన గ్రామానికి అందించి తన సేవా తత్వంతో యాచారం మండల ప్రజలనే కాకుండా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల మన్ననలను సైతం తను కూడగట్టుకున్నాడని తెలిపారు. తన సతీమణిని యాచారం ఎంపీపీగా నియమింపజేసి, మండల ప్రజలకు తనదైన శైలిలో పరిపాలన అందించారని, పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనదైన శైలిలో పరిపాలన సాగించి వారి హృదయాల్లో స్థానం సంపాదించుకున్న లీడర్ రాజు నాయక్ అని కొనియాడారు. ఆపద ఉందన్న వారికి అభయహస్తంగా నిలిచి, ఆర్థికంగా, సామాజికంగా వారిని ఆదుకోవడంలో ముందడుగు వేసినందుకు రాజు నాయక్ సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేశారని పేర్కొన్నారు. అనంతరం నంది వనపర్తి టిఆర్ఎస్ నాయకులు రాజు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని యాచారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి వేడుక

### - కందలి ప్రత్యేక వార్షిక సంచిక ఆవిష్కరణ

### - గున్ గల్ ఆదర్శ పాఠశాలలో గురుపూజోత్సవం




యాచారం, మేజ న్యూస్ (సెప్టెంబర్ 9 ): ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని, తెలుగు భాష, ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలను మంగళవారం మండల కేంద్రంలోని గున్ గల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి, విద్యార్థుల సాహిత్య సృజనాత్మకతను ప్రతిబింబించే " కందలి" ప్రత్యేక వార్షిక సంచికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డా.పి. లావణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... కందలి ప్రత్యేక వార్షిక సంచిక విద్యార్థుల సాహిత్య ప్రతిభకు అద్దం పడుతోందని, కవితలు, వ్యాసాలు కథలు, సృజనాత్మక రచనలు చోటు చేసుకోవడం ఆదర్శ పాఠశాల గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సంచిక రూపకల్పనలో పాఠశాల తెలుగు విభాగం ఉపాధ్యాయులు డాక్టర్ ఎం రామచందర్ జి, పి యాదయ్య, డాక్టర్ కే అంజనేయులు గణనీయమైన కృషికి, వారి నిబద్ధతకు ఆదర్శ పాఠశాల ఎంతో రుణపడి ఉంది అని అభినందించారు. పాఠశాల వారసత్వంలో చీరస్మరణీయ ముద్ర కందలి ప్రత్యేక వార్షిక రూపొందిస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, శిరీష, రాజశ్రీ,గిరిజా కుమారి,శేఖర్ రెడ్డి,సుశీల,ప్రవీణ్ కుమార్, యాదగిరి, కిరణ్ కుమార్, నీలాబాయి, కళ్యాణి, చంద్రశేఖర్, వేణు, వెంకటేష్, మెహరాజ్ ఉన్నిసా, ఆంజనేయులు, ఉపేందర్, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కొప్పు భాషకు శుభాకాంక్షలు వెల్లువ



యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9): భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొప్పు భాషను, సోమవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ బిజెపి కార్యదర్శిగా అయన్ను ప్రకటించడంతో యాచారం బిజెపి శ్రేణులు, పలువురు ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు కొప్పు భాషకు శుభాకాంక్షలు తెలిపారు. యాచారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొప్పు భాష మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీకి, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ కోసం పనిచేసిన తనకు వారి ఆశీస్సులు తోడైనాయని, ఇప్పుడు కూడా వారి అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజలకు పార్టీపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ... విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచె లుగా ఎదిగి, పార్టీ కోసం తనదైన శైలిలో కష్టపడ్డారని, తన సతీమణిని యాచారంలో ఎంపీపీగా చేసి ప్రజా ప్రతినిధిగా యాచారం ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి, గోగి కర్ రమేష్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, పగడాల శ్రీశైలం,బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, గౌర లక్ష్మణ్, మండల మాజీ బిజెపి ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, బొడ్డు భాష, అధికార ప్రతినిధి సాటు మల్లేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లపు నరేష్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు సభావత్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడద విముక్తి కోసం నంది వనపర్తిలో నేడు గ్రామసభ

యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9 ): యాచారం మండల కేంద్రంలోని నంది వనపర్తి గ్రామంలో పందుల బెడద నుంచి విముక్తి పొందేందుకు నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు నంది వనపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు, గ్రామ ప్రజలందరూ సభలో పాల్గొనాలని కోరారు.

## దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తాం

**బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 09 ) : రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్ అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా మంగళవారం ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో దళితులపై రోజు రోజుకూ అనేక దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల సమస్యలపై పోరాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ఘనంగా ప్రజా కవి కాలోజీ నారాయణ రావు జయంతి వేడుకలు




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 09): ధిక్కారమే జీవితంగా గడిపిన పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు అందరికీ స్ఫూర్తిదాయకమని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు.కాళోజీ 111వ జయంతి సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణకు కాళోజీ చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు.స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్యం ఎంతో స్ఫూర్తిని నింపిందని ఆయన కొనియాడారు.సమసమాజ స్థాపన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, టీపీవో దినేష్, శానిటరీ ఇన్ స్పెక్టర్ వనిత, ఆర్ఐ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దేలికిచర్లలో శరవేగంగా విద్యుత్ లైన్, స్థంబాల బిగింపు

**-. గ్రామానికి కావలసిన కొత్త విద్యుత్ లైన్ను మార్చాలని గ్రామస్థులు కోరారు**

**- వెంబడే మన ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ బోల శంకరుడు**

**-సంబంధిత అధికారులకు ఆదేశాలు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:9): మా గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు వినతిపత్రం సమర్పించా మని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుమగళ్ళ శ్రీనివాస్ తెలిపారు. చౌదరి గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రాజు, మరియు మా గ్రామస్థుల మొర ఆలకించి వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మరుసటి రోజే గ్రామానికి వచ్చి కొత్త విద్యుత్ లైన్ క్లియర్, మరియు అవసరము ఉన్న చోట కొత్త విద్యుత్ స్థంబాల ను అమర్చరని శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ కు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. లింగం గౌడ్, లక్ష్మయ్య, జాలరి శ్రీను, నర్సింలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్టోబర్ 12న పోలియో చుక్కల పండుగ...

### ప్రతి చిన్నారికి రెండు చుక్కల రక్షణ - డాక్టర్ సీ. ఉమా గౌరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9):** జిల్లాలో పోలియో నిర్మూలనకై అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.సి. ఉమా గౌరి తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వైద్యాధికారులు, సూపర్వైజర్లతో ఆమె మాట్లాడారు.

పోలియో - సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే అక్టోబర్ 12, 2025 (ఆదివారం)న మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ, నవజాత శిశువులు సహా బైవాలెంట్ ఒరల్ పోలియో వ్యాక్సిన్ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయబడతాయని తెలిపారు.

ఆదివారం బూత్ డే యాక్టివిటీ కింద పోలియో బూత్‌లు ఏర్పాటు చేయనున్నట్లు, అనంతరం అక్టోబర్ 13 నుండి 15 వరకు ఇంటి-ఇంటి పోలియో కార్యక్రమం కొనసాగుతుందని ఆమె వివరించారు. ప్రయాణికులకు సులభంగా పోలియో చుక్కలు అందించేందుకు బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, టోల్ గేట్లు, ప్రధాన మార్కెట్లలో ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా ఆరోగ్య సిబ్బందికి ఆమె సూచిస్తూ, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (NCD) స్క్రీనింగ్, ఫాలోఅప్‌ను సకాలంలో పూర్తి చేయాలని, అలాగే టిబి స్క్రీనింగ్ చేసి లబ్ధిదారుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులను ఉద్దేశించి ఆమె విజ్ఞప్తి చేస్తూ, "పిల్లల ఆరోగ్యం కోసం పోలియో చుక్కలు అత్యంత కీలకం. ప్రతి తల్లి-తండ్రి తమ చిన్నారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, టోల్ గేట్లు, ప్రధాన మార్కెట్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు తప్పక తీసుకురావాలి" అని కోరారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డా. గీత, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. మల్లీశ్వరి, డా. కౌశిక్, డా. మురారి పాల్గొన్నారు.



## ప్రజల కోసం పరితపించిన
# కవితామూర్తి కాళోజీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 9):** ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితామూర్తి కాళోజీ ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాళోజీ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, తెలంగాణ మాండలికానికి నిలువుటెత్తు నిదర్శనం కాళోజీ అని పేర్కొన్నారు. "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అన్న కాళోజీ మాటలు అందరికీ ఆదర్శమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన కలం ద్వారా భాష, యాస గొప్పతనాన్ని రాసి మరీ చాటి చెప్పారని కలెక్టర్ గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జె.ఎల్వీ. హరిప్రియ,యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం తాండూరులో "లొల్లి లొల్లి "చేసిన రైతులు

**మొదటిపేజీ తరువాయి...** గత కొన్ని రోజుల నుండి యూరియా కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. తాండూరు నియోజకవర్గంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. తాండూరు టౌన్‌లోని రైల్వే స్టేషన్ రోడ్ మార్గంలో లో ఉన్న మన గ్రోమోర్ దగ్గరకు వచ్చి యూరియా కోసం ఎగబడ్డారు. సరిపోహినంత యూరియా లేకపోవడంతో ఆందోళనకు దిగారు. మూడు రోజుల క్రితం కూడా టౌన్‌లోని చించొల్లి రోడ్ మార్గంలో ఉన్న ఎల్మా కన్న సొసైటీ దగ్గర కూడా ఆందోళన చేశారు.వారం రోజుల క్రితం కూడా యాలాల, పెద్దేముల్, తట్టేపల్లి, తదితర చోట్ల ఉన్న సొసైటీ ల దగ్గర కు వెళ్లి నిరసన, ఆందోళనకు పునుకున్నారు. రైతులకు సరిపోహినవిదంగా యూరియా ను సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చేస్తూ ప్రభుత్వంపై శాపనార్థలు పెడుతున్నారు.తాండూరులో జరిగిన రైతుల ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అండగానిలిచారు.ఈ సందర్భంగా జిల్లా లైబ్రరీ మాజీ చెర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పాలనలో రైతులు నానా అవస్థలు పడుతున్నారు అని అన్నారు. పాలన చేయడానికి చేత గాని సీఎం రేవంత్ రెడ్డితో ఎన్నో కష్టాలు వస్తున్నాయి అని పేర్కొన్నారు. బుటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం లేదు అని అన్నారు. రైతు భరోసా, రైతు భీమా కూడా సరిగా ఇవ్వడం లేదు అని రాజు గౌడ్ మండి పడ్డారు. రైతులకు న్యాయం జరగక పోతే వారికి అండగా ఉండి మరింత ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పావని, ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘణంగా కాళోజి జయంతి



**మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 09 :** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ ఆవరణలో కాళోజి నారాయణ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు.అనంతరం నగర పాలక సంస్థ సిబ్బంది మాట్లాడు తూ ప్రజాకవి కాళోజీ సేవలను కొనియా డారు.నిజాం నిరంకుశపాలన, రజాకార్ల ఆరాచకాలపై ధైర్యంగా గళమెత్తారని, నా గొడవ, జీవన గీత, తెలంగాణ ఉద్యమ కవితల వంటి రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపర్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అడిషనల్ కమిషనర్ మురళీమోహన్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్ క్రాంతికుమార్, రెవెన్యూ అధికారి కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ ధ్యేయం..

### మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షులు జి బాలరాజు



**శామీర్ పేట, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 09):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు జి.బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి జి.వెంకట్ రాంరెడ్డిలు అన్నారు. శామీర్ పేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు 21 మంది పూర్తి చేసిన సభ్యత్వ నమోదు ఫారంలను వారు స్వీకరించారు. యూనియన్ లో సభ్యత్వ నమోదు చేసుకున్న సభ్యులకు ఐడి కార్డు, జిల్లా డైరీ, భావస్వేచ్ఛ మాసపత్రిక అందజేయడం జరుగుతుందని తెలిపారు.

అర్హులైన పాత్రికేయులకు అక్రిడియేషన్ కార్డులు, విలేకరుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తమని వారు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసలమర్రి నర్సింహా రావు, సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దేశం కృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, మాజీ అధ్యక్షులు ఆర్.భూపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, సింగం పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, రవీందర్ గౌడ్, మేడి పల్లి చిన్న, శ్రవణ్ కుమార్, సభ్యులు తాటి కొండ రవి గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## వైభవంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదిన వేడుకలు







**కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 09):** మాజీ మంత్రి మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు కీసరలో వైభవంగా జరిగాయి. మంగళవారం కీసర తెలంగాణ స్థూపం వద్ద మాధురి వెంకటేష్ (మాజీ సర్పంచ్, )రాగుల రమేష్ ముదిరాజ్ (కీసర గుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మాజీ వార్డ్ మెంబర్ కీసర ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రటరీ) ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కమిటీ మెంబర్లు కలిసి కేక్ కట్ చేశారు. అనంత రం కీసర ప్రభుత్వ ఆసుప త్రిలోని రోగులకు అరటిప ండులను పంచి మొక్కల ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీసర గ్రామశాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బాల రాజ్, పిట్టల సుమన్ ,తుడుం శ్రీనివాస్, ఆగమయ్య, సతీష్ యాదవ్, గణేష్ ముదిరాజ్, రాజలింగం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు గురుకులంలో ఘనంగా కాళోజి జయంతి కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ బి. రామయ్య





కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):పుట్టుక నీది....చావు నీది..... బతుకంతా దేశానిది అంటూ ఎలుగెత్తి చాటిన మహాకవి."అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి.. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి.. అన్యాయాన్ని ఎదిరించినవాడే నాకు ఆరాధ్యుడు అంటూ ప్రకటించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు జన్మదినం పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమాన్నికందుకూరు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి.రామయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థి జీవితమనేది ఎంతో విలువైనదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమం గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించే మాట్లాడుతూ.. ప్రజాకవి కాళోజి నారాయణరావు గారి జీవితంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మహాపురుషుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, కొన్ని ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని చేరుకొనుటకు పట్టు వదలకుండా కృషిచేసి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చక్కని విద్యను అందజేసిన సంస్థకు, రాష్ట్రానికి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ శ్రీకాంత్, రేచల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.★★ఘనంగా కాళోజీ జయంతిని నేదునూరు పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీనివాస శర్మ మాట్లాడుతూ.... తెలంగాణ యాసను,పలుకుబడులని, పదాల్ని ,ప్రజ సమస్యలని, నాటి పాలకులను,ప్రజలయొక్క బాధని తన నాగొడవ అనే రచన ద్వారా .. ప్రజలని చైతన్య వంతం చేసిన తెలంగాణ. ఉద్యమ కరుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు. విజయమోహన్ రెడ్డి,గ్లోరి, కృష్ణ,కరుణాకర్,శ్రీవాణి,పిడి. అబ్దుల్లా,కౌసల్య,గిరిజ,రికార్డు అసిస్టెంట్ హసునోద్దీన్, జూనియర్ అసిస్టెంట్ సర్వర్, విద్యార్థులు తది రులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం : కళ్లెం నరేష్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, అందుకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్ తెలిపారు. మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుండి ఆరు రోజులపాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని, అందుకోసం ఆలయ పరిసరాలలో చెట్లు, మట్టిని చదును చేసే పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ. ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఎంతో వైభవంగా జరుగుతాయన్నారు. ఈనెల 22న ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఆలయ పరిసరాలలో పెరిగిన పిచ్చి చెట్లు, కొబ్బరి చెట్ల కొమ్మలను తొలగించి, జెసిబితో చదును చేయిస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చీమలదరి చెన్నయ్య, గొండ్యాల శేఖర్ ముదిరాజ్, కానుగుల భాస్కర్, గుర్జని రాధిక, ఏ అనిత, భక్తుల సహకారంతో ఈసారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని దినాలు 200రోజులు కల్పించాలి

## –వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య




చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 09)ః ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి కనీస మౌలిక సధుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రూ.2లక్షల70వేల కోట్లు కేటాయించిన ఏడాదిలో 200రోజులు పనులు కల్పించి రోజుకు రూ.700 ఇవ్వాలని తెలిపారు. సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేసి పటిష్టవంతంగా అమలు జరపాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ బడుగు, బలహీన వర్గాలపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. సామాజిక పింఛన్ రూ.4వేలు, వికలాంగ పింఛన్ రూ.6వేలకు పెంచాలన్నారు. చేవెళ్లలోని సర్వే నెం.75లో పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. మహిళలకు గృహలక్ష్మి పథకం కింద రూ.2500 ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు రూ.6లక్షలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు నర్సయ్య, వడ్డే రాంచంద్రయ్య, పడమటి పెంటయ్య, కందాడ పెంటయ్య, చంద్రమౌళి, స్వరూప, వెంకటమ్మ, భాగ్యమ్మ, యశోధ ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

## ▶▶ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి

## ▶▶ పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : గ్రామాలలో మౌలిక వసతులను కల్పించి, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి , పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలోని బీరప్ప ఆలయం వరకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ. 10లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అడగ్గానే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కురుమ కులస్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, మాజీ సర్పంచ్‌లు యాదయ్య, పాండరీ నాథ్, మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్ ముదిరాజ్, లాలగారి శ్రీకాంతః, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ వెంకటేశ్వర రెడ్డి, గ్రామస్థులు నరసింహ గౌడ్, మార బౌరమ్మ, లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, తలారి కృష్ణ, చిందం శైశైలం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భర్త ఔదార్యం... రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్ల తొలగింపు



కొందుర్గు, మేజర్న్యూస్(సెప్టెంబర్ 9): తనకు రోడ్డు ప్రమాదం జరుగడంతో, ఎంతో ఇబ్బంది పడ్డానని, అలాంటి ఇబ్బందులు మరొకరు పడకూడదని, రోడ్డు కనిపించకుండా ఇరువైపులా ఏపుగా పెరిగిన పొదలను, చిన్న చిన్న చెట్లను తొలగింపుకు ఓ మాజీ సర్పంచ్ భర్త శ్రీకారం చుట్టాడు. వివరాల్లోకి వెళితే... కొందుర్గు మండల పరిధిలోని పర్వతాపూర్ మాజీ సర్పంచ్ దర్గా సరస్వతి భర్త వెంకటేష్ కు గత కొన్ని నెలల క్రితం రాంచంద్రాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలుకోవడానికి కొన్ని నెలలు పట్టింది. దీంతో పాటు చాలా ఇబ్బందులు ఎదుర్కోన్నాడు. పర్వతాపూర్ నుంచి మండల కేంద్రమైన కొందుర్గుకు రావాలంటే పర్వతాపూర్ నుంచి పులుసుమామిడి వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పొదలు, చెట్లతో వాహనదారులు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు తెలియకపోతుండడంతో చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన దర్గా వెంకటేష్ మంగళవారం రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పొదలను, చెట్లను తొలగించేందుకు పునుకున్నారు. ఇందులో భాగంగా డోజర్‌తో పనులను ప్రారంభించారు. రెండు రోజుల పాటు పనులను చేయించనున్నట్లు వెంకటేష్ తెలిపారు. తన స్వంత డబ్బులతో రోడ్డు పనులు చేయిస్తున్న దర్గా వెంకటేష్‌ను పులుసుమామిడి, పర్వతాపూర్ గ్రామస్థులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో జనార్ధన్‌గౌడ్, సుదర్శన్ రెడ్డి, దర్గా రాంచంద్రయ్య, రాజశేఖర్‌రెడ్డి, కాశ యాదయ్య, చాకలి రాజు, కర్రోళ్ల వెంకటయ్య, విద్యాసాగర్, బోడంపాటి రాంచంద్రయ్య, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూళ్ల వీరేందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన విశ్వనాథ్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా తూళ్ళ వీరేందర్ గౌడ్ నియమితులైన సందర్భంగా బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఈరంకి విశ్వనాథ్ గౌడ్ మంగళవారం ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిజెపి పార్టీ కోసం, ధర్మం కోసం పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండె వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కొత్తూర్ జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు



కొత్తూర్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 09): కొత్తూర్ మండల కేంద్రంలోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి చౌక్బాల్ పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి అంగూర్‌నాయక్ తెలిపారు. ఈమేరకు హైదరాబాద్ మియాపూర్‌లోని క్రీడో ఇంటర్నేషనల్ పాఠశాలలో గతనెల 24న రాష్ట్రస్థాయి చౌక్బాల్ పోటీలు నిర్వహించగా ఇట్టి పోటీల్లో కొత్తూరు జడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన అచ్చిత 9వ తరగతి, శ్రీలక్ష్మి 9వ తరగతితో పాటు శ్రీజ 10వ తరగతి విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి 28 వరకు విశాఖపట్నంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు పాల్గొంటారని ఎంఇఓ వివరించారు. కొత్తూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థీనీలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎంఇఓ అంగూర్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయురాలు నవనీత, ఉపాధ్యాయ బృందం విద్యార్థీనీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్, భగవంతు,శ్రీనివాసులు ఏ. రాజు , విద్యార్థీనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారని ప్రభుత్వ తీరు..
# రైతన్నకు తప్పని యూరియా కష్టాలు

● ఊరూరా యూరియా రణరంగం..

**రైతులకు బీఆర్ఎస్ మద్దతు**

**యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 09)**
అన్నదాతకు యూరియా కోసం ఎదురుచూపులు తప్పడం లేదు.తాండూరు నియోజకవర్గంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతున్నా రైతన్నలకు సరిపడా యూరియా అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం విఫలమైంది.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఎన్ని ఆందోళనలు చేపట్టిన చలనం లేని ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పత్తి పూత దశతో ఉంది..ఇప్పుడు యూరియా వేయకపోతే దిగుబడి రాదు' అని ఒక రైతు. 'వరి పంట దశలో ఉంది.. ఈ సమయంలో యూరియా చల్లకపోతే పంట వేసి వృధ్ధం' అని మరొక రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ యూరియా కోసం అల్లాడుతున్నారు.ఉదయం నుంచి రాత్రి వరకు క్యూలో నిల్చుండే వారు కొందరైతే..మరుసటి రోజు కోసం అర్ధరాత్రి నుంచే సొసైటీల వద్దనే నిద్రలేని రాత్రులు గడుపుతున్నవారు మరికొందరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా తాండూరు నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నేషనల్ హైవేపై పెద్ద ఎత్తున రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు,మహబూబునగర్ తాండూరు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది ఆగ్రో రైతు సేవా కేంద్రం, ప్రైవేటు ఫర్టిలైజర్‌కు యూరియా వచ్చిందని తెలుసుకొన్న రైతులు మంగళవారం అర్ధరాత్రి వెళ్లి పడిగాపులు కాశారు,లక్ష్మీనారాయణపూర్ లో ఉన్న గ్రోమోర్ ఎరువుల దుకాణం ఎదుట రెండు రోజులుగా యూరియా కోసం వేచి ఉన్న రైతులు విసుగుచెంది ఆగ్రహంతో దుకాణంపైకి డాడీ చేశారు,తాండూరు రూరల్ సీఐ నాగేష్ బిఆర్ఎస్ నాయకులు రైతులతో మాట్లాడి సర్దిచెప్పారు. అనంతరం పోలీసు బందోబస్తు నడుమ రైతులు ధర్నా విరమించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం,సంబంధిత అధికారులు రైతుల కష్టాలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి యాలాల పిఎసిఎస్ వైస్ వడ్డే రాములు,మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప,కృష్ణ కుమార్,శేఖర్ రెడ్డి రఘురెడ్డి వివిధ గ్రామల రైతులు ధర్నా నిర్వహించారు.







# ఇంటి నిర్మాణ పనులను నిలిపివేయండి

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)**:
దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ఓ వ్యక్తి దౌర్జన్యంగా తమ ప్లాట్లో ఇంటి నిర్మాణం చేపడుతున్నారని అట్టి ఇంటి నిర్మాణా పనులను వెంటనే నిలిపి వేయాలని ప్రజాసంఘాల నాయకులు వెంకటయ్య, గోవింద్ నాయక్, సత్తయ్య,పలువురితో కలసి బాధితుడు కూర శ్రీశైలం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. మండలానికి ఎస్పీ వచ్చాడని తెలుసుకొని అక్కడి వచ్చి అతని గోడును వెలబుచ్చుకున్నారు. గ్రామంలో తనకు సర్వే నంబర్ 16/1లోని ప్లాట్ నంబర్ 77లో 135 గజాల స్థలం ఉంది. అయితే అట్టి స్థలంలో కొత్తకాపు నర్సింహారెడ్డి అనే వ్యక్తి ప్లాట్ తమదని ఇంటి నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. అట్టి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటే తమపై దాడీ చేశారని బాధితుడు ఎస్పీ ముందు వాపోయాడు. ఇట్టి విషయంపై పోలిసులకు ఫిర్యాదు చేసిన తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు విజ్ఞాప్తి చేశాడు. ఈ మేరకు



స్పందించిన ఎస్పీ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్ కు ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వసంత్ జాదవ్, రైటర్లు వెంకట్ రెడ్డి , వెంకట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై
# తు తూ మంత్రంగా అఖిలపక్ష సమావేశం....

**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల అఖిలపక్ష సమావేశన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంపిడివో తుతూ మంత్రంగ వ్యవహరించి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం ఓటరు జాబితాపై అఖిలపక్ష నాయకుల అభ్యంతరాలను స్వీకరించకుండా తుతూ మంత్రంగా సమావేశాన్ని నిర్వహించడం సమంజసం కాదని మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్ అన్నారు.ముంబాయి,పూనే,మహారాష్ట్రహైదరాబాద్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పేర్లు ఓటర్ లిస్టులో నుండి గ్రామాల్లో అక్కడక్కడ తీసివేస్తున్నారని సమాచారం అలాంటి విషయాలు అఖిలపక్ష సమావేశంలో చర్చించి నాయకుల అభ్యంతరాలు తెలుసుకోకుండా అఖిలపక్ష సమావేశం నిర్వహించడం మంచి పద్ధతి కాదు అన్నారు.ఈ కార్యక్రమంలోఅధికార ప్రతినిధి సంతోష్ కుమార్, మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ పకీరప్ప, మాజీ సర్పంచ్‌లు శిరీష



రమేష్ పాండు నాయక్, అశోక్,యూత్ నాయకులు కర్రె మైపాల్,విష్ణు కిషన్ నాయక్,రమేష్,కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి.రాములు నాయక్

● ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏఎస్పి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** వికారాబాద్ జిల్లా నూతన అదనపు ఎస్పీగా బి.రాములు నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఎస్పి రాముల నాయక్ నిర్మల్ జిల్లా నుండి జిల్లాకు అదనపు ఎస్పీగా అటాచ్ పైన విచ్చేశారు.



## సీఎం సహాయనిది పేదలవరం....

**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):**
దౌల్తాబాద్ మండలం మండల కేంద్రంకు చెందిన కమ్మరి శివకుమార్ రోడ్డు ప్రమాదంలో కుడి కాలు విరిగిపోవడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతి రెడ్డి వెంటనే ఐదు లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధులతో వైద్య ఖర్చులకోసం ఐదు లక్షల ఎల్‌వోసి చెక్కునుఅందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నా మా కుటుంబన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డికి దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావుకు ఎప్పుడు మా కుటుంబం రుణపడి ఉంటామని తెలిపారు.



## అన్నోజిగూడలో ఘనంగా
## చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) :**
పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సంస్కృతి టౌన్ షిప్ రోడ్డులో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపాకాలు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో సమీపంలోని నీలిమ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా నాయకుడు చామకూర మల్లారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, అబ్బవతి నర్సింహా, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, భైరా ఐలయ్య, అక్రమ్ ఆలీ, దాసరి శంకర్, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, సామల సందీన్ రెడ్డి, పయ్యావుల లక్ష్మీ నరేందర్, కొమ్మారెడ్డి శ్రీనివాన్ రెడ్డి, జవాజి అశోక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, కొమ్ముల ప్రశాంత్, ప్రవీణ్, ఉపేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చర్ల ఫార్చ్యూన్ హోమ్స్ లేఔట్ అవకతవకలపై విచారణ

▶▶ డబ్బులు తీసుకుని మోసం చేసారని జాతీయ ఎస్టీ కమీషన్‌కు బాధితుల మొర ▶▶ కందుకూరు ఆర్డీవో, ఇబ్రాహింపట్నం ఏసీపీలను ఢిల్లీలో విచారణ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): కందుకూరు మండలం ముచ్చర్లలో ఫార్చ్యూన్ హోమ్స్ లే ఔట్‌లో అవతకతవకలు జరిగాయని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ముందు బాధితులు మొర పెట్టుకున్నారు. మంగళవారం కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇబ్రాహింపట్నం ఏసీపీ రాజు డిల్లీలోని ఎస్టీ కమీషన్ ముందు హజరయ్యారు. ఆర్డీవో తెలిపిన వివరాల ప్రకారం ముచ్చర్లలోని సర్వేనంబర్ 50లో 100 ఎకరాలలో లే ఔట్ వేశారని అందులో రిజిస్ట్రేషన్‌లు కూడా జరిగాయని షెడ్యూల్ తెగల వద్ద(ఎస్టీ)ల దగ్గర రోసిరెడ్డి అనే వ్యక్తి డబ్బులు తీసుకుని వారికి అగ్రిమెంట్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయకుండా వేధిస్తున్నాడని బాధితులు కమీషన్ ముందు వాపోయారు. దీనిలో దేవిలాల్, పాండు అను వ్యక్తులు మధ్యవర్తులు ఉండి ఎన్ఎఫ్‌సీ సంస్థలో పనిచేసే వారి నుండి కాకుండా ఇతర వ్యక్తుల వద్ద డబ్బులు వసూలు చేసి రోసిరెడ్డి అనే వ్యక్తిద్వారా ప్లాట్లు సెల్ అగ్రిమెంట్ చేసి రిజిస్ట్రేషన్ చేయకుండా తప్పించుకు తిరుగుతున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంలో గిరిజనులను మోసగించిన వ్యక్తులపైకఠిన చర్యలను తీసుకోవాలని కమీషన్ ఆదేశించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ఇందులో హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నందున తర్వాతి విచారణకు వారికి కూడా నోటీసులుఇవ్వాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు. బాధితుల దగ్గర రోసిరెడ్డి డబ్బులుతీసుకుని అగ్రిమెంట్లు చేసి రిజిస్ట్రేషన్ చేయకపోవడం నిజమేనని ఆర్డీవో తెలిపారు. అన్ని విషయాలపై మరొకసారి కమీషన్ ముందు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

ట్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణంలో రైతులను రెచ్చగొట్టే పనులను ప్రతిపక్షాలు మానుకోవాలి : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ

ఆమనగల్లు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించా. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం,రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు, ఎమ్మెల్యే రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వం, ఎంఎల్ఏ పై, నిందలు వేయడం మానుకోకపోతే ప్రజలె తగిన విధంగా బుద్ధి చెబుతారని, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉప్పల వెంకటేశ్ తో పాటు ఆ పార్టీ నాయకులను యాట నరసింహ హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న చిల్లర రాజకీయాలు మానుకోవాలనీ ఆయన ఈ సందర్బంగా గుర్తు చేశారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం లో రైతులపై దొంగ ప్రేమ చూపిస్తూ ఎంఎల్ఏ పై బిఆర్ఎస్ పార్టీ నాయకులుచేసిన వ్యాఖ్యలు వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల లోపే రైతులకు రూ . 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రైతూ బరోసా నిధులు ఎకరాకు 6 వేలు, సన్న ఒడ్లకి క్వింటాలుకు రూ. 500 బోనసు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమని సూచించారు. ట్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు ఇచ్చింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఎంఎల్ ఏ మోజేతి నీళ్ళు తాగి న వాళ్లే ఇప్పుడు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం



హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుర్తుంచుకోవాలి, ట్రిబుల్ ఆర్ రోడ్ మార్కింగ్ తో పాటు, నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని , ఇతరులపై విమర్శలు చేసే ముందు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి విమర్శలు చేయాలన్నారు. నలుగురు చిల్లర రౌడీలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఎంఎల్ఏ పై నిందలు వేయడం మంచి పద్ధతి కాద, ఇప్పటికైనా ఎమ్మెల్యే కసిరెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో పార్టీ కార్యకర్తలె తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, మార్కెట్ డైరక్టర్ తాళ్ళ రవీందర్, నాయకులు కృష్ణ నాయక్, ఖలీల్, కాలే మల్లయ్య,అలీం, బాలరాజు, పరీద్, శేఖర్ గౌడ్, కృష్ణ యాదవ్,చంద్రయ్య,మహేష్, మీడియా ఇంచార్జీ కొప్పువిజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరకు అన్నదాతల అగచాట్లు

▶▶ తెల్లవారుజామున్నుంచి రాత్రి వరకు యూరియా కొరకు రైతన్నల పడిగాపులు

▶▶ సాగుకు సరిపడా యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంపై కర్షకుల మండిపాటు



మాడ్గుల, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 09): వానాకాలం పంటల సాగు ఆరంభమై మూడు నెలలు కావస్తున్నా యూరియా కొరకు అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు.పంటల సాగుకు అనుగుణంగా రైతులకు యూరియా సరఫరా చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందుచూపు లేమా లేక ఉదాసీనతో తెలియదు కానీ.. గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారు.ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేసిన రైతలు యూరియా కొరకు తెల్లవారుజామున్నే ఫర్టిలైజర్ షాపుల వద్దకు పరుగెత్తుతున్నారు. కాగా ఇప్పటికే మాడ్గుల మండల రైతుల కొరకు ప్రభుత్వం సింగిల్ విండో, రైతు ఆగ్రో సేవా కేంద్రం, ఆధీకృత డీలర్ షాపుల ద్వారా కొంతమేర సరఫరా చేసినప్పటికి ఇంకను చాలమంది రైతులు యూరియా కొరకు ఎదురుచూపుల్లో గడుపుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పంటల సాగుకు అనుగుణంగా యూరియా అందుబాటులో ఉంచాలని మాడ్గుల మండల రైతులు కోరుతున్నారు.

# జిల్లేడు గ్రామంలో 8 మేకల అపహరణ

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:9): మండల పరిధిలోని జిల్లేడు గ్రామంలో ఆదివారం నాడు రాత్రి సమయంలో 8 మేకలను దొంగతనం చేసినట్టు స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లేడు గ్రామానికి చెందిన గడ్డం శంతయ్య తన స్వంత వ్యవసాయం తో పాటు తన పొలంలో మేకల సెడ్డు వేసుకున్నట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు. బాధితుడు శంతాయ్య మేకలను మేపుతు, పొలం పనులు చేస్తూ జీవనం సాగించే వారని ఆయన తెలిపారు. మొన్న ఆదివారం నాడు సాయంత్రం 6 గంటల కు తన మేకల సేడ్డు లో అతని దగ్గర ఉన్న 40 మేకలను శెడ్డు లో కి పంపించి అతను రోజు మాదిరిగా ఇంటికి వెళ్లిపోయి తిరిగి అదే రాత్రి తెల్లవారుజామున ఉదయం అంధజ 3 గంటల సమయంలో మేకల సెడ్డూ ను తెరిచి చూడగా 8 మేకలు కనబడుటలేదు అని ఇట్టి మేకలను దొంగతనం చేసినట్టు పిర్యాదు దారుడు పిర్యాదు లో పేర్కొన్నట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు. బాధితుడు శంతయ్యా మేకలను దొంగతనం చేసి తీసుకెళ్లారని చుట్టూ పక్కల గ్రామాల లో తిరిగి తిరిగి చివరకు ఈ రోజు ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిరియ్యదు చేసినట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఈ ట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం

–ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09)ః ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు పైచదువులకు వెళ్లాలంటే వారికి సర్టిఫికేట్ ఎంతో అవసరమని, కళాశాలల చుట్టు తిరుగుతు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. ఇప్పటికైన విద్యార్థులపై నిర్లక్ష్యం వీడి ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, సభ్యులు శ్రావణి, మానస, హారిక, భరత్, శివ, ప్రణవ్, వివేకానంద, హరికిష్ణ, ప్రశాంత్, ఆకాష్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09)ః తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి కాళోజి నారాయణరావు అని చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు నిర్వహించి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగు భాష గొప్పతనం తెలిపే విధంగా నృత్యాలు, ఉపన్యాసం, వ్యాసరచణ పోటీల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకురావడమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచిపోతారన్నారు.అనంతరం విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, శివకుమార్, వినోద్, బాబు, అంజినప్ప, స్వప్న, వీణ, షాహిన్, హుర్జహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీసీలు, రైతు వేదకల వద్ద యూరియా బస్తాలను తీసుకోవాలి

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 9): కొందుర్గు మండలంలోని రెండు పీఏసిఎస్‌లలో, ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు ఆగిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో యూరియా బస్తాలను రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడ, మహదేవ్‌పూర్, పర్వతాపూర్, శ్రీరంగాపూర్, సోమారంపాడ్ రైతులు కొందుర్గు సొసైటీలో, తంగళ్లపల్లి, వెంకిర్యాల, చిన్న ఎల్కిచర్ల గ్రామాల రైతులు ఆగిర్యాల సొసైటీ నుంచి, రేగడి చిల్కమర్రి, ఉమ్మెంత్యాల, లాలపేట్, టేకులపల్లి, భైరంపల్లి, ఉత్తరాస్‌పల్లి గ్రామాల రైతులు ముట్పూర్ రైతు వేదికలో యూరియా బస్తాలను తీసుకోవాలని సూచించారు. రైతులు ఒరిజినల్ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డులను తీసుకొనివచ్చి యూరియా బస్తాలను తీసుకువెళ్లాని, ఏమైనా సందేహాలుంటే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని, మంగళవారం వరకు కొందుర్గు మండలానికి 1460 టన్నుల యూరియా వచ్చిందని తెలిపారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు 111వ జయంతి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)**: ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. మంగళ వారము జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు బిసి వెల్ఫేర్ అధికారి అద్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నె



దిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సమస్తలు సుదీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దోమ పోలిస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**దోమ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 09)**: శాంతిభద్రతల్లో పోలీసులు ఎలాంటి నిర్లక్ష్యం వహించోద్దనిజిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం దోమ పోలిస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస్ తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పరిసరాలను పరిశీలించిన ఆయన ఆ తరువాత రికార్డులను పరిశీలించి ఎస్ఐవసంత్ జాదవ్ ను అడిగి కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలిస్ స్టేషను వచ్చి ప్రతి ఫిర్యాదును స్వీకరించి బాధితులకు న్యాయం చేయాల న్నారు. ఫ్రెండ్లీ పోలిస్ విధానంతో ప్రజల్లో మమేకమవుతూ శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో నిఘాను పటిష్టం చేసేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయంకాల వెళా బీట్ నిర్వహించి వాహనాల తనిఖీని చేపట్టాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా గ్రామాలలో అవగాహణ కల్పించాలన్నారు. సైబర్ నేరస్తుల పట్ల



ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహణ సదస్సులను నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషనక్కు వచ్చే ప్రతి ఒక్కరితో ఫ్రెండ్లీ విధానంతో మెలగాలని సూచించారు. విధి, నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చూపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతి నిమగ్నంలో మొదలైన ఘర్షణ...

- సోమవారం తెల్లవారుజామున ఒకరి ఇంటి పై ఒకరు దాడి చేసుకుని తలలు పగలగొట్టుకున్న సంఘటన
- ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు
- కానిస్టేబుల్ తల పగలగొట్టిన వ్యక్తులపై కేసు నమోదు
- గ్రామస్తులను విచారిస్తున్న పోలీసులు
- తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి








**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 9:-** కుల మతాలకు అధికంగా వినాయక చవితి దర్పి ంచుకోవాలని గ్రామంలో ఉన్న అందరూ సమాన త్వంతో ఐక్యంతో గణపతుల నిమగ్నం ఈనెల 6న చేస్తున్న సందర్భంలో ఇరువర్గాలు ఘర్షణకు దిగారు ఇట్టి విషయంలో సోమవారం తెల్లవారుజా మున ఒక వర్గం వారు ఒక వర్గం వారు ఇంటిపై దాడి చేయగా మరో వర్గం వారి ఇంటి పై దాడి చేసి ఒకరి నీ ఒకరు దూషించుకుంటూ కొట్టుకోవడం జరిగిందని తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి తెలిపారు మంగళవారం విచారణ చేపట్టడానికి వెళ్లిన తాండూర్ డిఎస్పి వెల్లడించిన వివరాలు సోమవారం తెల్లవారుజామున కరణ్ కో ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రవంచ గ్రామంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా మీరు వర్గాలపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

సోమవారం అర్ధరాత్రి జరిగిన సంఘటనలు కానిస్టేబుల్ బసవరాజు సంఘటన స్థలానికి వెళ్లి ఇరు వర్గాలను మందలిస్తుండగా ఒక వర్గం వారు ఒక వర్గం పై దాడి చేస్తుండగా కానిస్టేబుల్ లకు గాయాలైన సంఘటన గాయలైన కానిస్టేబుల్ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించడం జరిగింది దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# నవీన ఆదర్శలో కాళోజీ నారాయణరావు జయంతి

**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 9)**: కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ కాళోజీ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. తెలంగాణ భాషకు ప్రాణం పోసిన గొప్ప కవి, స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన గొప్ప ప్రజా కవి కాళోజీ అని కొనియాడారు. కాళోజీ తన రచనల ద్వారా ప్రజల్లో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని తీసుకురావడంతో పాటు స్వాతంత్ర్య, తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్ని సామాన్య ప్రజల కోసం పని చేసిన మహా వ్యక్తి కాళోజీ నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా నుండి వికారాబాద్ జిల్లా కు అదనపు ఎస్పీగా అటాచ్ పైన వచ్చిన అదనపు ఎస్పీ రాములు నాయక్ మంగళవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.
వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):



# అధికారులకు మైనారిటీ నాయకుల వినతి



సీఐకి వినతి పత్రం ఇస్తున్న మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 9):**
కొడంగల్ మున్సిపాలిటీలో చేపడుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా పురాతన స్మశాన వాటికలు, దర్గాలతో పాటు మస్జీద్‌ల నిర్వాహణ కోసం నిర్మించిన దుకాణా సముదాయాలు కోల్పోవడం జరుగుతుందని మైనారిటీ నాయకులు వాపోయారు. మంగళవారం మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యం లో ముస్లిం సోదరులు స్థానిక కడా కార్యాలయంతో పాటు పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రాలు అందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి




**కొడంగల్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబరు 9):**
కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహింపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ సహాయ ఆచార్యులు కవి, రచయిత, గాయకులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవిత ప్రస్థానం, సాహిత్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని వివరించారు. పుట్టుక, చావు కాకుండా బతుకుంతా తెలంగాణ కోసమే ఉద్యమించిన మహానీయుడని, సామాజిక సమస్యలే తన సమస్యగా భావించి ధిక్కార స్వరం వినిపించిన కాళోజీ సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది డాక్టర్ చింతల రాకేశ్ భవానిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూసీ కో ఆర్డినేటర్ టి.రాంబాబు, న్యాక్ కో ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, అధ్యాపకులు బంటు నర్సిములు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యాలాల నూతన ఎస్ఐగా విఠల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**యాలాల మేజర్ న్యూస్:**
**(సెప్టెంబర్ 09)** మండలం పోలీస్టేషన్ ఎస్ఐగా విఠల్ రెడ్డి మంగళవారం పోలీస్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ గిరిని బదిలీ చేశారు.దీంతో ఆయన స్థానంలో ఎస్ఐ విఠల్ రెడ్డిని నియమించారు.బాధ్యతలు స్వీకరించిన విఠల్ రెడ్డి గతంలో ఇదే పోలీస్టేషన్‌లో ఎస్ఐగా పనిచేశారు.ఇదే పోలీస్టేషన్‌లో ఎస్ఐ విఠల్ ఎస్ఐ2గా కొనసాగుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాననని అన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...

- బాలామృతం, పౌష్టికాహారంపై జాగ్రత్తలు తీసుకోవాలి
- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి






**మేడ్చల్ జిల్లా,మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 9):** చిన్నారులకు అందించే బాలా మృతం, పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్‌పైరీ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. మంగళవారం శామీర్‌పేట్ మండలంలోని ఉప్పర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి, గడువు ముగిసేలోపు వినియోగించుకోవాలని సూచించారు. అదనంగా ఉంటే వేరే కేంద్రాలకు పంపాలని జిల్లా సంక్షేమాధికారి శారద ని ఆదేశించారు. కలెక్టర్ వంటగది, వంట సామగ్రిని పరిశీలించి గర్భిణులు, చిన్నారులకు ఏం భోజనం ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించి, ఎండ తగలకుండా పైన షెడ్ ఏర్పాటు చేస్తే మరింత అనుకూలమని సూచించారు. కేంద్రంలో ఉన్న విద్యార్థులు, గర్భిణుల సంఖ్యను ఆరా తీశారు. పిల్లల ఆటలు, పాటలు విని వారితో ముచ్చటించారు. గర్భిణులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఇస్తున్నారో, ఎప్పుడు అందజేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో శామీర్‌పేట్ తహసీల్దార్ యాదగిరి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో డాక్యుమెంటర్లదే హవా

- అధికార పార్టీ నాయకులతో కాని పని సైతం డాక్యుమెంట్ రైటర్లతో అవుతున్న వైనం
- వారు లేనిదే కార్యాలయంలో ఫైల్ ముందుకు సాగని వైనం





**ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9):** ధారూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్‌లు లేనిదే ఏ చిన్న పని, రిజిస్ట్రేషన్ లు కూడా కావడం లేదు అని ప్రజలు వాపోతున్నారు.కార్యాలయంలో అధికార పార్టీ నాయకులతో కానీ పని సైతం డాక్యుమెంట్ రైటర్లతో అవుతుందని ప్రజలు గుసగుసలు వినిపిస్తు న్నారు. దీంతో అధికార,ప్రతిపక్ష పార్టీ నాయకులకు కాని పనులు కూడా (స్థానిక ఆన్లైన్)వారితో అవుతుండటంతో ప్రజలలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్ రెడీ చేయడమే కాకుండా ఆఫీస్‌లో నిలబడి ముం దుండి చేయిస్తున్నారు. వారి లేనిదే రిజిస్ట్రేషన్లు ముందుకు కదలలేక పోవడంతో ప్రజా ప్రతినిధు లకు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఒక రైతు పహాని కావాలన్నా దళారుల ను (స్థానిక ఆన్లైన్) ఆశ్రయించాల్సిన అవసరం తాసి ల్దార్ కార్యాలయంలో ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు.

**ఆహార భద్రత కార్డుల ప్రక్రియ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆహార భద్రత కార్డులను లబ్ధిదారులకు అందించాలని ఆశయంతో ముందుకు సాగి లబ్ధిదారుల నుండి దరఖాస్తులను సేకరించింది. ఇంకా మండలంలో ఆహార భద్రత కార్డుల కోసం ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యపు సమాధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను నీరుగారుస్తున్నారని మండల ప్రజలు, పార్టీ నాయకులు అంటున్నారు.

ఆహార భద్రత కార్డులో కుటుంబీ కులను యాడ్ చేయడం, కొత్త కార్డుల కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల నుండి విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పటికైనా లబ్ధిదారుల ఆహార భద్రత కార్డులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను తీర్చాలని ప్రజలు అంటున్నారు.

# ఉపాధ్యాయుల టీఎల్ఎం మేళా...

## ఆకట్టుకున్న వినూత్న ఆవిష్కరణలు




**కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** కందుకూరు మండలంలోని లేమూర్ పాఠశాల సముదాయ కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుల టిఎల్ ఎం మేళా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. మంగళవారం ఈ మేళాలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు స్వయంగా తయారు చేసిన సృజనాత్మక బోధన-అభ్యాస సాధనాలు (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) ప్రదర్శించబడ్డాయి. విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా, అర్థవంతమైన అభ్యాసాన్ని కలిగించేలా రూపొందించిన గణితం, సైన్స్, తెలుగు, ఆంగ్ల భాషలు,తదితర విభాగాలకు సంబంధించిన వినూత్న ఎఫ్ఎల్ ఎన్ టీఎల్ ఎం లను ఉపాధ్యాయులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల విద్యాధికారి నర్సింహ ఉపాధ్యాయుల సృజనాత్మకతను అభినందిస్తూ, ఇటువంటి మేళాలు విద్యార్థుల లోతైన అభ్యాసానికి తోడ్పడతాయని అన్నారు. ఉపాధ్యాయులు రూపొందించిన సాధనాలు తరగతి గదిలో బోధనను మరింత సులభం చేస్తాయని వారు పేర్కొన్నారు. "ఉపాధ్యాయుల ప్రతిభ విద్యార్థుల భవిష్యత్తు కోసం అనే నినాదంతో కాస్ట్-నో కాస్ట్ కాన్సెప్ట్ తో నిర్వహించిన ఈ మేళా కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, కందుకూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఆకులమైలారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాములు గ్రామ పెద్దలు రాణాప్రతాప్ రెడ్డి, శ్రీధర్, జైపాల్,తల్లిదండ్రులు ఆసక్తిగా వీక్షించి ఉపాధ్యాయులను అభినందించారు.

# ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి



**మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9):** కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ సాంస్కృతిక వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషా ఎంతో మధురమైన తెలంగాణ తెలుగు అని, కాళోజిగారు తెలంగాణ భాష సాహిత్యం కోసం చేసిన కృషి అపారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, నార్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, గంగాధర్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మీకత నిఖీ చేసిన ఏసీపి




**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 9):** కొందుర్గు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం షాద్‌నగర్ ఏసీపి లక్ష్మీనారాయణ ఆకస్మీక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో సహనంతో వ్యవహరించాలని సూచించారు. వినాయక చవితి పండుగ, వినాయక నిమజ్జన కార్యక్రమాలు మండలంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం పట్ల ఏసీపి సంతోషం వ్యక్తం చేసి, సిబ్బందిని అభినందించారు. ఏసీపి వెంట షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య, స్థానిక ఎస్సైలు రవీందర్ నాయక్, బాలస్వామి, ఏఎస్సై చత్రియా, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# ఘనపూర్‌లో ఘనంగా గురుపూజోత్సవం..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామంలో యువజన సంఘాలు నాయకులు దండు శివ, మేకల ఆంజనేయులు, బుడ్డొల్ల హనుమంతు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఘనంగా నిర్వహించారు. గురుపూజోత్సవం సందర్భంగా గురువులకు విజయ్, నరసింహులు, కవిత, వెంకట్రాములు ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి పరిరక్షణ సమితి అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున మేకల వెంకటేష్, భాస్కర్, శేఖర్ గౌడ్, కొండ శీను, రాము, శివ, వివేకానంద విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్డుపై
# అక్రమ కన్వెన్షన్ నిర్మాణం..!

## ● కూల్చివేయాలని కలెక్టర్‌కు కిసాన్ మోర్చా పిర్యాదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (సెప్టెంబర్, 9):** కీసర గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 47లో మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆక్రమించి మేఘన కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం జరిగిందని ఆరోపిస్తూ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు, స్థానికులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం జరిగిన ప్రజావాణి లో పిర్యాదు చేశారు.



మేడ్చల్ రూరల్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఏనుగు రాజి రెడ్డి

వారు పేర్కొన్న వివరాల ప్రకారం, దాదాపు 2.88 ఎకరాల విస్తీర్ణంలో ఎలాంటి అనుమతులు లేకుండా కన్వెన్షన్ సెంటర్ నిర్మించబడింది. ఇప్పటికే అక్కడ కమర్షియల్ ఫంక్షన్లు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆ సర్వే నెంబర్‌లో 60 మీటర్లు & 30 మీటర్ల రోడ్లు వెళ్ళడం వలన దాదాపు 60 శాతం భూమి రోడ్డు పరిధిలోకి వస్తుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణానికి అనుమతులు ఇవ్వరాదని వారు స్పష్టం చేశారు.

ఇప్పటికే హెచ్‌ఎండీఏ (Ref: Lr.No.3466/ GTKR/PIg /HMDA/2025, తేదీ 07-04-2025) మరియు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌కి (Ref: Le. No. 110 / tps /DMC/ 2025 ) తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖలు పంపినా, ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఏనుగు రాజిరెడ్డి మండిపడ్డారు. మాస్టర్ ప్లాన్‌లో లేదని తప్పుగా పేర్కొంటూ గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయని చూపిస్తూ, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సానుకూలంగా స్పందించారని, క్షేత్ర స్థాయిలో పరిశీలన గావించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కిసాన్ మోర్చా బీజేపీ అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి తెలిపారు.



హెచ్‌ఎం డీఏ మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా రేడియల్ రోడ్డులో అక్రమంగ నిర్మాణం చేసిన మేఘన కన్వెన్షన్..



**స్థానికుల డిమాండ్లు:**

- మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన మేఘన కన్వెన్షన్ సెంటర్‌ను తక్షణమే కూల్చివేయాలి.
- యజమానిపై తెలంగాణ మున్సిపల్ చట్టం - 2019, సెక్షన్ 178 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయాలి.
- భవిష్యత్ తరాల అవసరాల కోసం హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ రోడ్డును రక్షించాలి.
- ఇప్పటి వరకు చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణానికి సహకరించిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌పై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలి.

"ప్రజా అవసరాల కోసం కేటాయించిన మాస్టర్ ప్లాన్ రోడ్డును కాపాడి, అక్రమ నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేయాలి" అని జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో ఏనుగు రాజిరెడ్డి, రైతులు డిమాండ్ చేశారు.




మాస్టర్ ప్లాన్‌లో రేడియల్ రోడ్డు వదిలిన..చిత్రం

# ప్రజాకవి కాళోజీ జయంతి

## ● 100 రోజుల కార్యాచరణ ఘన విజయవంతం ● దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నేతృత్వంలో కాళోజీ వేడుకలు



కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9): ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాళోజీ తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేశారు. తెలుగు భాష, యాసకు ప్రత్యేక వన్నె తెచ్చారు. తెలంగాణ, స్వాతంత్ర ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు" అని కొనియాడారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. చివరి రోజు భాగంగా మెప్మా మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కమిషనర్ వెంకట్ రెడ్డి 100 రోజుల కార్యక్రమం పనులు వివరిస్తూ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక అవగాహన కల్పించామని, ఇంటింటికీ పొడి-తడి వ్యర్థాలను వేరు చేయడంపై ప్రజలకు చైతన్యం కలిగించామని చెప్పారు. గృహ స్థాయిలో కంపోస్టింగ్‌ను ప్రోత్సహించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు మైక్ ర్యాలీల ద్వారా ప్రచారం చేయడం, వర్షపు నీటి సేకరణ గుంతలను తనిఖీ చేయడం, వనమహోత్సవం కింద మొత్తం 18,570 పూల మరియు పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో రోడ్ల పక్కల చెత్త, పొదలను తొలగించడం, భూగర్భ మురికికాలువలు, ఓపెన్ నాలాలను శుభ్రపరచడం, జంతు జనన నియంత్రణ కార్యక్రమాలు, వాణిజ్య లైసెన్సుల పరిశీలన, ఆస్తుల భువన్ సర్వే నిర్వహణ వంటి పలు అభివృద్ధి చర్యలను అమలు చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో డీఈఈ ఎస్. బాలమురళి, మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ రాం రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, మెప్మా సీసీ నరసింహ, మహిళా సంఘాల సభ్యులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి...



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు, స్వతంత్ర సమరయోధుడు కాళోజి నారాయణరావును అందరు ఆదర్శంగా తీసుకోవాలని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి అన్నారు. మంగళవారం కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, 100 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి,శామీర్ పేట వార్డు కార్యాలయ సిబ్బందికి ఈఎస్ఐ కార్డులు, సబ్బులు నూనెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ నెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేనేజర్ శ్రావణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి కాళోజీ : మేనేజర్ ఉష



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** ఉద్యమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని మూడు చింతల పల్లి మున్సిపాలిటీ మేనేజర్ ఉష అన్నారు.మంగళవారం మూడు చింతల పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కాళోజి నారాయణరావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ రామ్మోహన్, బిల్ కలెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడ్చల్-కిష్టాపూర్ రహదారిపై... వీధి దీపాల కోసం వినతిపత్రం



**మేడ్చల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 9)** మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో నుండి కిష్టాపూర్ గ్రామం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అర్చన కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఈ మార్గంలో స్ట్రీట్ లైట్స్ లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. రాత్రి వేళల్లో చీకటిగా ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ప్రమాదాలు సంభవించే అవకాశముందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అత్యవసరంగా వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అర్చన సేవా సమితి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కాలనీవాసులు హనుమంత రెడ్డి, మన్మధరావు, కమలాకర్ రెడ్డి, తిరుపతిరావు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం



కందుకూరు, న్యూస్ (సెప్టెంబర్ 09): ఆత్మహత్య అనేది సామాజిక భావోద్వేగ, ఆర్థిక పరిణామాలతో కూడిన ప్రధాన ఆరోగ్య సమస్య ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 7.20 లక్షల ఆత్మహత్యలు జరుగుతున్నాయని అంచనా వేయబడింది. ప్రతి ఆత్మహత్య చాలమందిని తీవ్ర ప్రభావితం చేస్తుంది. ఆత్మహత్య అనే ప్రపంచవ్యాప్తంగా వ్యక్తులను సమాజాన్ని ప్రభావితం చేసే క్లిష్టమైన సమస్యగా మిగిలిపోయింది. నేడు అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ప్రముఖమానసిన ఆరోగ్య నిపుణులు డాక్టర్ మహేందర్‌రెడ్డి మేజర్ న్యూస్ (సూర్య) సంప్రదించగా..

★ఆత్మహత్య నివారణ దినోత్సవం ఎప్పుడు, ఎందుకు జరుపుకుంటారు.

:- డాక్టర్: ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10 న ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్య నివారణ దినోత్సవం జరుపుకుంటారు. ముఖ్య ఉద్దేశ్యం ఆత్మహత్యల వల్ల ప్రాణాలు కోల్పోయే వారిని రక్షించడం అవగాహన కల్పించడం బాధపడుతున్నవారికి ధైర్యం నింపడం. 2024-26 సంవత్సరానికి గాను గుర్తించబడిన థీమ్ ఆత్మహ త్యకు కథనాన్ని మార్చడం. కథనాన్ని మార్చడం అంటే ఈసంక్లిష్ట సమస్యను మనం ఎలా గ్రహిస్తామో దాన్ని మార్చడం ఇది నిశ్శబ్ద, అవగాహన లేకపోవడం అనే సంస్కృతికి మార్చడం, ఆత్మహత్య చేసుకునే అవకాశం, ప్రవర్తన గురించి బహిరంగంగా నిజాయితీగా చర్చల్లో పాల్గొనేలా ప్రేరేపించడం.

★ఆత్మహత్యలు ప్రపంచంలో ఎంత పెద్ద సమస్య

:-డాక్టర్:- ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రతి సంవత్సరం సుమారు7 లక్షల మందికి పైగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. అంటే 50 సెంకడ్లకు ఒకరు చొప్పున ప్రాణం కోల్పోతున్నారు. ఇది ప్రమాదాల కంటే ఎక్కువ.

★ఆత్మహత్యకు దారితీసే ముఖ్య కారణాలు ఏమిటి ?

:-డాక్టర్:- మానసిక ఆరోగ్య సమస్యలు తీవ్ర నిరాశ, ఆందోళన, సమాజిక,కుటుంబ సమస్యలు, గొడవలు సంబంధాలలో విభేదాలు, ఆర్థిక ఒత్తిడి.అప్పులు,ఉద్యోగం కోల్పోవడం, విద్యా ఒత్తిడి , పోటీభారం, వ్యక్తిగత నొప్పులు, ఒంటరితనం, ప్రేమ విఫలం, అవమానం వంటి ఉన్నాయి.

★ ఎవరు ఆత్మహత్య ఆలోచనతో ఉన్నారని ఎలా గుర్తించగలం

:- డాక్టర్: వారి కొన్ని లక్షణాలు చుపుతారు. నేను ఉండాల్సిన అవసరంలేదు' అనే మాటలు ఒక్కసారిగా ఒంటరిగా ఉండడం. ఆసక్తి కోల్పోవడం,చదువు, పని,అలవాట్లపై ఆకస్మిక కోపం, మౌనం, మద్యం, డ్రగ్స్ వినియోగం కనపడుతాయి.

★ప్రవర్తనలో ఏ మార్పులు ఆందోళన కలిగిస్తాయి.

:-డాక్టర్: స్నేహితులు, కుటుంబ నుండి దూరం కావడం, వ్యక్తిగత వస్తువులు ఇతరులకు పంచడం చివరి వీడ్కోలు లాంటి మాటలు, నిద్ర, భోజనం అలవాట్లతో మార్పు ప్రమాదకరమైన పనులు చేయడం .

★ఇలాంటి వ్యక్తిని చూసినప్పుడు మనం ఏమి చేయాలి

:-డాక్టర్: శ్రద్దగా వినాలి,వారి బాధను తేలిగ్గా తీసుకోకూడదు, విమర్శించకూడదు, నువ్వు బలహీనను చెప్పకూడదు,మద్దతు పలకాలి. నేను నీతోనే ఉన్నానని ధైర్యం తెలపాలి.

★ నిపుణుల సహాయం ఎందుకు అవసరం

-: డాక్టర్: సైకాలజిస్ట్,సైక్రియాట్రిస్ట్ కౌన్సిలర్ ద్వారా కౌన్సిలింగ్ మనసులోని భాధ బయటి పెట్టే అవకాశం చికిత్స అవ సరమైతే మందులతో మానసిక స్థిరత్వం సపోర్ట్ గ్రూప్స తమలాంటి వారితో పంచుకోవడం

★ కుటుంబం,స్నేహితుల పాత్ర ఏమిటి

:-డాక్టర్: ప్రేమతో అర్థం చేసుకోవాలి.సహనం పాటించాలి, వెంటనే మార్పును గుర్తించి ఉత్సాహపరిచి, బలాన్ని గుర్తు చేస్తూ మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి.

★ సమాజం విద్యా సంస్థలు ఎలా సహాయం చేయగలవు

:-డాక్టర్: అవగాహన కార్యక్రమాలు చేయాలి. స్కూళ్లు, కాలేజీలలో కౌన్సిలింగ్ సెంటర్లు ఉండాలి. ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య వర్కుషాపులు, జరగాలి.హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉండాలి

★ఆత్మహత్య నివారణకు ముఖ్య సందేశం ఏమిటి

:- డాక్టర్: ఆత్మహత్య ఒక శాశ్వత సమస్యకు పరిష్కారం కాదు సహయం అడగడం బలహీనతకాదు. అది ధైర్యం ప్రతి ఒక్కరు విలువైనవారు అవసరమైనవారు ఆత్మహత్య నివారణకు అంటే కేవలం బాధపడుతున్న వారిని రక్షించడం కాదు, మనసులో బాధ ఉన్నవారికి వెలుగునివ్వడం ఆశ నింపడం అని డాక్టర్ వివరించారు.

# ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు పూర్తయిన ఇంటర్వ్యూ





కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 9): మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విభాగం ప్రారంభించడం కోసం పాఠశాలకు ఒక ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టులు మంజూరు కాగా, ఆ పోస్టులకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపిడివో లక్ష్మీఅనురాధ, ఎంఈవో గాయత్రిదేవి, ఇంఛార్జి తహాశీల్దార్ రాకేష్ లతో కూడిన మండల స్థాయి అధికారుల కమిటి ఇంటర్వ్యూను నిర్వహించింది. ఇన్‌స్ట్రక్టర్ పోస్టు కోసం 11 మంది దరఖాస్తులు చేసుకోగా, ఇంటర్వ్యూకు 9మంది, ఆయా పోస్టు కోసం ముగ్గురు దరఖాస్తులు చేసుకోగా, ముగ్గురు హజరైనట్లు అధికారులు తెలిపారు.సెలెక్టు అయిన వారికి బుధవారం ఫోన్ చేసి తెలుపుతామని అధికారులు తెలిపారు.

# బడంగ్ పేట్ డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి వెడకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 09):కాళోజి జయంతి సందర్భంగా బడంగ్ పేట్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఒకటి, రెండు సమన్వయకర్తలు డాక్టర్ సిహెచ్ వెంకటరెడ్డి డాక్టర్ రేవతి డాక్టర్ జ్యోతిల మార్గదర్శకత్వంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భాషా విభాగ అధిపతి డాక్టర్ రేవతి కీలకపాత్ర పోషించిన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానాచార్యులు డాక్టర్ చలసాని ప్రసాద్ అధ్యక్షత వహించారు.

**"ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1, 2, సమన్వయకర్తలు డాక్టర్ సిహెచ్ వెంకటరెడ్డి డాక్టర్ రేవతి డాక్టర్ జ్యోతి"**

తెలంగాణ ప్రజల కవి అయిన కాళోజీ నారాయణరావు జీవితం రచనలపై స్ఫూర్తిదాయకమైన సందేశంతో ఆయన ప్రసంగం చేశారు. తెలుగు లెక్చరర్ విజయలక్ష్మి కాళోజీ సాహిత్యం వారసత్వాన్ని హైలెట్ చేస్తూ ప్రసంగించగా ఉప ప్రధానాచార్యులు డాక్టర్ రాజకుమార్ నేటి సమాజానికి ఆయన సామాజిక నిబద్ధత ఔన్నత్యాన్ని నొక్కి చెప్పారు. గణిత శాస్త్ర లెక్చరర్ నరసింహారాజు డాక్టర్ వెంకటరెడ్డి కూడ సమావేశంలో కాళోజీ నారాయణరావు ప్రసిద్ధ తెలంగాణ కవి స్వతంత్ర సమరయోధుడు ఆయన ప్రసంగాలను చదివి వినిపించారు. కాళోజి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ రాజ్, బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి, సురేష్, సుస్మిత, సురేందర్, రోహిత్ కుమార్, వెంకన్న కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సిబ్బంది కొరతతో ప్రభుత్వ పథకాల అమలుకు ఆటంకం

ఆమనగల్లు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే క్రమంలో ఆటంకం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి తదితర పథకాలు లబ్ధిదారులకు అందజేయడంలో క్షేత్రస్థాయిలో పర్యటించే సిబ్బంది పాత్ర ఎనలేనిది.. ఆయా పనులకు సిబ్బంది కొరత తీవ్రమవడంతో ప్రభుత్వ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వీఆర్వో, వీఆర్ఏ లుగా విధులు నిర్వహించిన ఉద్యోగులు, ప్రభుత్వ నిర్ణయంతో మున్సిపల్ శాఖలో వార్డు ఆఫీసర్లుగా, జూనియర్ అసిస్టెంట్లుగా కొంతమంది సిబ్బంది ఆమనగల్లు మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా పురపాలిక శాఖ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గతములో రెవెన్యూ శాఖలో పనిచేసిన ఉద్యోగులు ,ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ లుగా నియమించబడ్డ సత్యనారాయణ, దామోదర్, ఎల్లయ్య, శంకర్, సురేందర్, రమేశ్, సంతోష, హేమలత, గౌతమి, భాగ్యలక్ష్మి, ఫాతిమ లను ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పురపాలక శాఖ సెక్రటరీ, కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ నుంచి మంగళవారం రిలీవ్ చేయడం జరిగింది. దీంతో సిబ్బంది కొరత నెలకొందని కమిషనర్ పేర్కొన్నారు. సుమారు మున్సిపాలిటీలో 40 నుంచి 50 వేల పైచిలుకు జనాభా ఉండగా పరిపాలన కష్టతరమవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కొన్ని రెగ్యులర్ పోస్టుల్లో సిబ్బంది లేక మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టుల్లో సైతం ఇంచార్జ్ లుగా విధులు నిర్వహించిన ఉద్యోగులు ప్రస్తుతం బదిలీపై వెళ్లిన వారే పనిచేసారు. ఇక్కడి రెగ్యులర్ మేనేజర్ ఘట్కేసర్ లో డిప్యూటేషన్ లో ఉండటం కీలక మైన ఏ ఈ, టి పి ఓ లాంటి పోస్టులు సైతం ఇంచార్జులు ఉండడం విశేషం వారు వారం లో ఒకటి రెండు రోజులే రావడం, జరుగుతుంది. 19 రెగ్యులర్ పోస్టుల్లో 13 మంది ఇప్పుడు వెళ్లిపోవడం తో పురపాలక సేవలు త్వరితగతిన అందించడం ఇకముందు సవాల్ గా మారే అవకాశం. లేకపోలేదు కావున రెగ్యులర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి లు ప్రత్యేక చొరవ తీసుకొని ఆమనగల్లు పురపాలక లో సిబ్బంది కొరత తీర్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ



ఆమనగల్లు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : ఈనెల 19, 20, 21వ తేదీలలో నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్లో నిర్వహించే ఎగ్జిబిషన్ కు సంబంధించిన ,మన ఫోటో పండగ ,ఫోటో ట్రేడ్ ఎక్స్ పో వాల్ పోస్టర్ ను మంగళవారం స్థానిక ఫోటోగ్రాఫర్స్ తో కలిసి,రంగారెడ్డి జిల్లా కోశాధికారి ఎర్పుల మల్లేష్ పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో ట్రేడ్ ఎక్స్పో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి మండలంలోని ఫోటో ,వీడియో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మండలం అధ్యక్షుడు కే సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి దుడ్డు శ్రీశైలం యాదవ్, సభ్యులు ఎం యాదగిరి, అలీం, కాలే శివ, కే గణేష్, వి. శ్రీకాంత్, రఫీ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 09):19వ డివిజన్లోనీ గాయత్రి హిల్స్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ వైస్ చైర్మన్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ గాయత్రి హిల్స్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి జిల్లా రమేష్ గౌడ్ ముదిరాజ్ ఇక్కే శ్రీనివాస్ కాలనీవాసుల నేతృత్వంలో మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండేటట్లు చూసుకోవాలని పలువురు కాంట్రాక్టర్లకు ఆదేశాలించారు.

# సమాజ నిర్మాతలే ఉపాధ్యాయులు - ఎంఎల్సీ ఎవిఎన్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 9):**

"జన్మనిచ్చేది తల్లిదండ్రులు కానీ, సమాజం పట్ల బాధ్యతగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. అందువల్ల సమాజ నిర్మాతలుగా నిలిచేది కూడా గురువులే" అని ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి అన్నారు.

మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాధికారిణి ఐ. విజయకుమారి హాజరయ్యారు.

ఈ సందర్భంగా విశిష్ట అతిథి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ, "గురువులు గౌరవింపబడే చోటే సమాజ రూపకల్పన జరుగుతుంది. ప్రతిభావంతులైన పౌరులు తయారవ్వడానికి కారణం గురువులే. ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయడమే. సమాజం మొత్తం ఉపాధ్యాయ వృత్తిపై ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయుడంటే ఒక గ్రంథాలయమే. విద్యార్థిలోని నైపుణ్యాలను వెలికి తీసే శక్తి గురువుకే ఉంది. వారు చెప్పే మాటలకే కాకుండా ఆచరణలో ఆదర్శంగా నిలవాలి. విద్యతో పాటు వినయం, సంస్కారం, జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యా పరంగా రాష్ట్రంలో ప్రత్యేక స్థానంలో నిలిచిందని, అందుకు ఉపాధ్యాయులే కారణమని అన్నారు. జిల్లాలో సుమారు 500 పాఠశాలలు ఉన్నాయని, వాటిలో సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



టీచర్లు విద్య అందించడంతో పాటు డేటా ఎంట్రీ, ఎన్నికల విధులు వంటి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ కీలక సేవలందిస్తున్నారని అభినందించారు. జిల్లా విద్యాధికారిణి ఐ. విజయకుమారి మాట్లాడుతూ, "మీరు అందించే సేవలకు ధన్యవాదాలు. కానీ మీరు అందించాల్సింది నాణ్యమైన విద్య. గతంలో పదవ తరగతిలో కొంతమంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో విఫలమయ్యారు. ఈసారి అందరూ ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలి. మారుతున్న టెక్నాలజీతో వినూత్న పద్ధతుల్లో విద్య అందించండి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం సమస్యలతో రండి, పరిష్కారంతో వెళ్ళండి" అని ఉపాధ్యాయులను కోరారు.



- జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో ఘనంగా గురుపూజ దినోత్సవం

అలాగే, మౌలిక వసతుల లోటు, అదనపు గదుల సమస్యల వంటి అంశాలను తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. "ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే అవార్డులు కొలమానం కావు. ప్రతి ఉపాధ్యాయుడు ఉత్సాహంతో, ప్రేరణాత్మకంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను మెరుగైన దిశగా నడిపించాలి. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైన వృత్తి" అని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ ఫోటో ఆవిష్కరణ..

- గరీబ్ కళ్యాణ్ యోజనతో 80 కోట్ల మందికి మేలు
- మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి



**కీసర,మేజర్ (సెప్టెంబర్ 9):** దేశవ్యాప్తంగా ప్రతి రేషన్ షాపులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను ఆవిష్కరించే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ – "గరీబ్ కళ్యాణ్ యోజన" పథకం ద్వారా మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాలకు ఆశీర్వాదం లాంటిదని అన్నారు. 2019 నుండి వరుసగా 10 సంవత్సరాలపాటు దేశంలోని 80 కోట్ల మందికి ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తూ, పేదల ఆకలి తీరుస్తున్నది కేంద్ర ప్రభుత్వం అని వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, రాకేష్ గౌడ్, జూపల్లి నరేష్, కృష్ణ చారి, రాజు, సతీష్, జిల్లా ఎండోమెంట్ సెల్ సంతోష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషా దినోత్సవం

- కాళోజి జయంతి ఉత్సాహంగా..
- జడ్‌పిహెచ్‌ఎస్ నాగారం పాఠశాలలో సాంస్కృతిక వేడుకలు



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9):** జిల్లా పరిషత్ హైస్కూల్ నాగారంలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా కాళోజి నారాయణరావు 111వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సి. రాములు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. తెలుగు బోధనా ఉపాధ్యాయులు గాయత్రి మరియు సుప్రజ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ఉపన్యాసం, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విద్యార్థుల ప్రతిభ ఆకట్టుకుంది. అనంతరం సాంస్కృతికకార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ, "కాళోజి జీవితమే ఒక ప్రేరణ.. ఆయన రాజకీయ అనుభవాలు, కవిత్వంపై ఉన్న మక్కువ విద్యార్థులకు ఆదర్శం" అని పేర్కొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, అహ్మద్, మాలోజి నాయక్ రఘు, ఎ.సంధ్యరాణి, బి.సంధ్యరాణి, సరిత, సంజయ్ రాణి, వరమ్మ, బి.సుమతి తదితరులు పాల్గొన్నారు. చివరగా సీనియర్ ఉపాధ్యాయుడు అరవింద్ కుమార్ వందన సమర్పణతో వేడుకలను ముగించారు.

# ఘనంగా కాళోజి జన్మదిన వేడుకలు

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు జయంతిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ కాళోజీ గారు సెప్టెంబర్ 9, 1914న బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో రమాబాయమ్మ, రంగారావు దంపతులకు జన్మించారూ అన్నారు.ఆ తర్వాత వరంగల్ స్థిరపడ్డారని, న్యాయ శాస్త్రంలో పట్టా పొందారూ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజి ఆకాంక్ష అని తెలిపారు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్ లో గణపతి ఉత్సవాలు నిర్వహించారని తెలిపారు. తెలంగాణలో అక్షర జ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించిన ప్రముఖులలో కాళోజి ఒకరు అన్నారు. 1940లో రుక్మిణి బాయితో వివాహం జరిగిందని తెలిపారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారూ, తను స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు అని తెలిపారు. నిజాం దమన నీతికి,



నిరంకుశత్వానికి అరాచక పాలనకు వ్యతిరేకంగా అతను కలం ఎత్తాడు. కాళోజీ కథలు, నా గొడవ, జీవన గీత, తెలంగాణ ఉద్యమ కవితల తో పాటు మరికొన్ని రచనలు రాశారని తెలిపారు. 1992 సంవత్సరంలో పద్మ విభూషణ్ పొందారని, తెలంగాణ ప్రభుత్వం అతని జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు సాయిలు గౌడ్, రేణుక, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# "యువతకు దిక్సూచి కాళోజీ ఆలోచనలు"

- ఆర్డీవో ఉపేందర్ రెడ్డి
- తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9):** తెలుగు భాషను ప్రజల పలుకుబడిగా నిలబెట్టి, సమాజంలోని అన్యాయాలకు కలం ద్వారా గళమెత్తిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆలోచనలు ఈ తరం యువతకు దిక్సూచిలా నిలవాలని కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కె. వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కీసర రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కాళోజీ 111వ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ – "కాళోజీ కేవలం భాషా పరిరక్షకుడే కాదు, సమాజంలోని ప్రతి అన్యాయానికి అహర్నిశలు పోరాడిన ప్రజాకవి. మాతృభాషను విస్మరించకుండా గౌరవంగా నిలబెట్టుకోవడం మనందరి కర్తవ్యమైందీ" అన్నారు.



ఈ వేడుకలో నాయబ్ తహసీల్దార్లు భాస్కర్ రెడ్డి, రోజా, సీనియర్ అసిస్టెంట్లు షాహీన్, అలేఖ్య, నాగవల్లి, పద్మాచారి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సత్యమ్మ, జూనియర్ అసిస్టెంట్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## మైపాల్‌రెడ్డికి ఎమ్మెల్యే జన్మదిన శుభకాంక్షలు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):** కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మహీపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం హైద్రామాద్‌లో స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శాలువ కప్పి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీగౌడ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.